


ఈకాలం వార్త
THE HONEST TELUGU DAILY




గురువారం 02-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :154 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

# ట్రంప్ చితిమంటల్లో ప్రపంచం విలవిల

పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో అంతుచిక్కడం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతున్నా అగ్రరాజ్యం అమెరికా పట్టించుకోవడం లేదు. అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పడంతో ఎటు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి ఇలాగే ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు ఖర్చు అవుతున్నాయి. ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం ప్రదర్శనలు చేశారు. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి,

2లో..



## కాంగ్రెస్ 'యువరాజు'కు వందోసారి కూడా ఓటమి తప్పదు: ప్రధాని మోదీ



అస్సాంలో భాజపా మూడోసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి: ఎంపీ పురందేశ్వరి



2లో..

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

- 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు.

2లో..

## మోదీ, పినరయి విజయన్‌కు తేడా లేదు: సీఎం రేవంత్

తిరువనంతపురం: ప్రధాని మోదీ, కేరళ సీఎం పినరయి విజయన్‌కు తేడా ఏమీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముట్టతారలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు.

"కేరళ ప్రజలు తెలివైనవారు, విద్యావంతులు. ఇక్కడి ప్రజలు మతతత్వ శక్తులను అనుమతించరు. అలాంటి వారు అధికారంలోకి రాకుండా లక్ష్మణరేఖ గీశారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారు. కేరళలో కాంగ్రెస్ మిత్రపక్షాలు గెలవకూడదని ప్రయత్నిస్తున్నారు. భాజపా ఓటు బ్యాంకు పినరయికి బదిలీ అయ్యేలా చేస్తున్నారు. ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలి" అని రేవంత్ కోరారు.



## ఇది అమరావతి విజయం..

### ఏపీ అభివృద్ధిని ఆపలేరు: నారా లోకేశ్



అమరావతి: అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి' అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మక రోజుకు పార్లమెంటు వేదిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు.

2లో..

## నేటి నుంచి భూభారతి అమలు

- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



## పులి సంచరిస్తోందని తెలియక..

### చిక్కుకున్న 50 మంది సందర్శకులు




## అమరావతి బిల్లుకు లోక్‌సభలో ఆమోదం..

### స్వాగతించిన మంత్రి పొన్నం



- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

## కాజీపేట కేంద్రంగా నూతన రైల్వే డివిజన్ ఇవ్వాలి.



# నాలుగు లేబర్ కోడ్స్ అమలును నిరసిస్తూ అశ్వరావుపేటలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు టియుసిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



భారత కార్మిక వర్గం అనేక త్యాగాలు చేసి, పోరాటాలు నిర్వహించి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స గామిర్చిఏప్రియల్ 1 నుండి అమలులోకి వస్తున్న సందర్భంగా అశ్వరావుపేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా పారిశ్రామిక వర్గాలకి అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మిక వర్గాన్ని దోపిడి కి గురి చేసే విధంగా వారి హక్కులకు భంగం కలిగే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను ఈ రోజు నుండి భారతదేశ వ్యాప్తంగా అమలులోకి తేవడానికి కార్మిక వర్గం నిరసించాలని ఈ కోర్సు రద్దయ్యే వరకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు టి శోభారాణి నార్లపాటి దుర్గ ఎం నాగమణి పొట్టపాటి ప్రసన్న తగరం అలివేలు నార్లపాటి ప్రసన్న గడ్డిపాటి మహేష్ వెంకటకృష్ణ శిరీష తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణం లోని బుధవారం ఉదయం జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించారు



అదేవిధంగా బాల రక్షాభవన్ ,సఖి కేంద్రం, పిల్లల సంక్షేమ కేంద్రం, ప్రానామ్ డే కేర్ సెంటర్, శిశు గృహ, శ్రావణ గ్రంథాలయం సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు జిల్లా సంక్షేమ అధికారి కే లలిత కుమారి మహిళా, శిశు ,దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ శాఖ సంగారెడ్డి జిల్లా.

# నర్సంపేట సీనియర్ సివిల్ జడ్జిని కలిసిన నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం




నర్సంపేట సివిల్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిని ఈరోజు బుధవారం కోర్టు చాంబర్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు చిలివేరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొణిదల సాత్విక, అంబటి రాజకుమార్, మహమ్మద్ రఫీ, బొడ్డుపల్లి అజయ్, సీనియర్ అడ్వకేట్స్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# కృష్ణ మందిరం ప్రారంభం వేదిక కార్యక్రమం పాల్గొన్న పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు వారి సతీమణి పట్లోల సంధ్య రెడ్డి



బుధవారం నాడు నారాయణఖేడ్ మండలం ఆకుల లింగపూర్ గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమంన్లు గారి ఆహ్వానం మేరకు కృష్ణ మందిరం ప్రారంభ వేడుకలో పాల్గొని గ్రామస్తులకు విగ్రహం దాత కుమ్మరి ప్రభాకర్ గారికి భక్తులకు శు భాకాంక్షలు తెలియజేసి అన్న ప్రసాదం కార్యక్రమం లో పాల్గొన్న నేత పట్లోల సుధాకర్ రెడ్డి సంధ్య రెడ్డి గార్లకు శాలువా తో సన్మానించారు. గ్రామం అభివృద్ధికి సహాయాసహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిఠాధిపతి విఠల్ దాస్ మహారాజ్. సర్పంచ్ లు దిగంబర్ రెడ్డి. సంజీవ్. సంగన్న మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాజ్. మాజీ ఎంపీటీసీ నారాయణ.మఠం అనిల్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నా రూ రూ.

# హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

**– ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించాలి.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే శోభాయాత్ర రోడ్డు మార్గాలను ఎస్పీ తనిఖీ చేశారు. శోభాయాత్రలు ప్రశాంతంగా జరగడానికి జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా నలుమూలల, పలు ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వాహకులకు తెలియజేయునది ఏమనగా ప్రజలు ఇబ్బందిపడే



విధంగా పెద్ద శబ్దాలతో కూడిన డీజేలను ఏర్పాటు చేయకూడదని, ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని, ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సహనంగా ప్రవర్తించాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్ట్ లను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లను ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు. తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కమల్‌పల్లిలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని కమల్‌పల్లి మపంచాయతీలో ఎంపీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్, మాజీ ఎంపీటీసీ మారుతి రావు పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ పనులకు శ్రీకారం చుట్టారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ సహకారంతో, ఎంపీ సహాయక నిధుల నుండి మంజూరైన రూ. 5 లక్షల





వ్యయంతో ఈ సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పటేల్ మాట్లాడుతూ.. తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సేవయే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తామని పునరుద్ఘాటించారు. రోడ్డు పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని, ప్రజల రవాణా కష్టాలను తీర్చడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రగతి: ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్ల నిర్మాణం వంటివి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు:ముఖ్య నేతలు: ధర్మారం సంజీవులు మోహన్ మాజీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు: బండారి మల్లేష్, రాజారాం, ఖాజ.గ్రామ ప్రముఖులు: బత్తిని మహేష్, బిక్కు సాబు, బత్తిని దశరథ్.యువజన విభాగం: బత్తిని సాయి, పందరి వసంత్, అలిగి మచ్చేందర్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు.
17

# ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండల కేంద్రము లోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**– అల్లాదుర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషరెడ్డి**

ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలం అల్లాదుర్గంలోమన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం గత పాలకుల వివక్ష తో చేయనటువంటి పథకాలను అద్భుతంగా ప్రజలలోకి తీసుకెళ్తున్న మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మన రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈరోజు మన అల్లధుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో చెక్కులు40 మందికి 13,99, 000పదమూడు లక్షల తొంబాయ్ తొమ్మి ది వేయిల రూపాయల చెక్కులుపంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావ్, మెదక్ జిల్ల డీసీసీ ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి, మెదక్ జిల్ల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాలరాం,మెదక్ జిల్ల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు కురుమ మహేష్, సత్యనారాయణ, విట్టల్, శేఖర్ పటేల్,వీరన్న ,నాగరాజు,అంజయ్య, విట్టలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# సంగారెడ్డి లోని దీఎవీ పాఠశాలలో ఏప్రిల్ 1 తేదీన విద్యార్థుల విద్యా విజయాలను కొనియాడుతూ గ్రాడ్యుయేషన్ డే మరియు ఐఐటి డే వేడుకలను ఘనంగా నిర్వహించారు .

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా డాక్టర్ కే రాజు గౌడ్ గౌరవ అతిథులు డి. అంజయ్య (మాజీ మండలి విద్యాశాఖ అధికారి) మరియు పాఠశాల డైరెక్టర్ పూసల లింగా గౌడ్ గారు. పాల్గొన్నారు.. ఈ సందర్భంగా డాక్టర్ కే రాజు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ఐఐటి వంటి ప్రతిష్టాత్మక లక్ష్యాలను చేరుకోవడానికి క్రమశిక్షణతో కృషి




చేయాలని పిలుపునిచ్చారు... గౌరవ అతిథులు డి.అంజయ్య విద్యార్థులు చిన్నతనం నుండే ఐఐటి వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు సిద్ధం కావాలని వారు సూచించారు... కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టు పై లోతైన అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు..పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ఐఐటి దిశగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.. పాఠశాల డైరెక్టర్ లింగా గౌడ్ ఐఐటి ఫౌండేషన్ కోర్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు... మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్య పై పట్టు సాధించాల్సిన అవసరాన్ని డైరెక్టర్ వివరించారు...ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందరిని అలరించాయి..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవాణి, కవిత అనుష్మ, పద్మ సుజాత, మానస, భువనేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..
18

# HPV వ్యాక్సిన్ పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ పై సోషల్ మీడియా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించటానికి రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ రకాల నుండి రక్షణ కల్పించే సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన, దీర్ఘకాలిక రక్షణ కోసం ప్రభుత్వం వ్యాక్సిన్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ వ్యాక్సిన్ ను బాల బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని మంత్రి సూచించారు. వ్యాక్సిన్ ను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామన్నారు. ఈ వ్యాక్సిన్ ను 9 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలు తప్పనిసరిగా వేసుకునేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.



# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

**– పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం**



:దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ సేవ ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా? అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ

**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**– హన్మకొండ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి**



గీసుగోండ మండలం కొనయమాకుల క్రాస్ రోడ్ వద్ద గల పి ఎస్ ఆర్ గార్డెన్ యందు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన సంగెం, గీసుగోండ మండలాల పరిధిలోని రైతులకు రాజీవ్ కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# కోహిర్లో రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ.

**– ఏప్రిల్ 4 ఉదయం 6 గంటలకు ర్యాలీ ప్రారంభం.**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండల్ వివిధ గ్రామాలలోని క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను కోహిర్ లో ఆవిష్కరించారు. ఈ ర్యాలీ ఏప్రిల్ 4, 2026న ఉదయం 6గంటలకుఎం.ఆర్.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ యూత్ అధ్యక్షుడు నాగరిగారి దినాకర్, కవేలి కృష్ణ, పి సందీప్ కుమార్, ఎన్ నిరంజన్, శివప్ప, విజయ్ కుమార్, సన్నీ బాయ్, నవీన్,ఎస్ రమేష్, బి నవీన్ కుమార్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ ముదలక్కర్ బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం లీగల్ ఇటీవల జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 30ఓట్ల మెజారిటీతో గెలుపొందిన పాల్వంచ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కిరణ్ కుమార్ ముదలక్కర్ బుధవారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు నుండి భాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్దంగా పనిచేస్తానని,నూతన జిల్లా కోర్ట్ భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.అనంతరం గెలుపొందిన బార్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2026-27 సంవత్సరానికి అధ్యక్షుడిగా,ప్యానెల్ లో గెలుపొందిన వివిధ హోదాల్లోని సభ్యులు తమ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు.కిరణ్ కుమార్ తో పాటు లిజిల్లా ఉపాధ్యక్షులు కాటూరి సంజీవ్ రావు,శషాజన్ పర్వీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపెల్లి మహేష్,సంయుక్త కార్యదర్శి గడదాస్ నాగరాజు,గ్రంథాలయ కార్యదర్శి దొడ్డ ప్రసాద్,కోశాధికారిగా గుళ్ళ సంధ్యరాణి క్రీడలు మరియు సంస్కృతిక విభాగం కార్యదర్శులుగా బానోత్ దేవదాస్,నకిరికంటి ఉమా,మహిళ ప్రతినిధిగా నిమ్మలురి ఉషారాణిలు నియామకపాత్రలు స్వీకరించారు.మొత్తం 10 స్థానాలకు ఎన్నికలు జరగ్గా కిరణ్ కుమార్ ప్యానెల్ నుండి పోటీచేసిన 9 మంది




గెలుపొందారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీ.వి.కే మనోహర్,బాబురావు,ఉటుకురి పురుషోత్తం,పలివేల సాంబశివరావు,ఆర్.విజయ్ కుమార్,లక్కినేని సత్యనారాయణ,రమేష్ కుమార్ మక్కడ్,గాజుల రామ్మూర్తి,అనుబ్రోలు రాంప్రసాద్,భాగం మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన కదురుపాక ప్రవీణ్ చందర్

**– అధిక మెజార్టీతో గెలుపొందిన కదురుపాక ప్రవీణ్ చందర్**



ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్ష మంగళవారం నిర్వ హించారు. పోటీలో ముగ్గురు నిలవగా ప్రవీణ్ కదురుపాక చందర్ 63 సీట్ల తో భారీ మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 109 ఓట్లు పోలయ్యాయని, సమీప ప్రత్యర్థిపై 30 ఓట్ల తేడాతో కదురుపాక ప్రవీణ్ చందర్ ఎన్నికైనట్లు అధికారులు జీవన్, అశోక్, సిద్ధాతుల్లా ఖాన్ వెల్లడించారు. అధ్యక్షుడితో పాటు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్య క్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి రాజేందర్, సహాయ కార్యదర్శి నాగరాజు న్యాయవాదులు తులసిరాజ్ కాంతి, కృష్ణ పండిత్, బేతు జగదీష్, ఎం.కె నరేందర్, ఆర్ కే సురేష్, మురళీధర్, వెంకట్రావు సండే, ఆ వారి రమేష్, కుందరపు శ్రావణ్, చిలుక కృష్ణయ్య, జి జి రామ్, అల్జాపూర్ చంద్రప్రకాష్, జక్కుల శ్రీధర్, పోచయ్య, రాకేష్ గౌడ్, గటడి ఆనంద్ న్యాయవాదులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాంకిడి మండలంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

వాంకిడి మండల ఎస్ఐ దుర్గం మహేందర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఖమన క్రాస్ రోడ్డు వద్ద సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పెరుగుతున్న ప్రభావం గురించి వివరంగా తెలియజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వినియోగం సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్,సందేశాలు, లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలని,ముఖ్యంగా ఓటీపీలు,బ్యాంక్ వివరాలు,ఆధార్ సమాచారం వంటి వ్యక్తిగత



వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.లాటరీలు, గిఫ్టులు,జాబ్ ఆఫర్లు, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మవద్దని స్పష్టం చేశారు.అలాగే సోషల్ మీడియాలో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు అంగీకరించడంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే స్పందించి, సంబంధిత బ్యాంక్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసాలను నివారించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారులు,యువకులు పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా వినిపించారు.

# ర్యాలీ వీర్ హనుమాన్ విజయోత్సవ ర్యాలీ పుల్కల్ నుండి కొర్పోల్ రామాలయం వరకు



పుల్కల్ మండల్ విరా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గురించి స్థానిక స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ విశ్వజన్ గారిని మరియు ఏఎస్ఐ వెంకటేశం గారిని బజరంగ్దళ్ కార్యకర్తలు గ్రామ వివిధ గ్రామాల నుండి వచ్చి వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది . ఈ విజయోత్సవ ర్యాలీని పుల్కల్ హనుమాన్ టెంపుల్ నుంచి వివిధ గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ రామాలయం వరకు నిర్వహిస్తామని సార్ కు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో వినయ్ చారి కరుణాకర్ వివిధ గ్రామాల భజరంగ్దళ్ కార్యకర్తలు వీహెచ్పీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడే దమ్మపేట గ్రామసభ

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2వ తేదీ గ్రామసభలు నిర్వహించనున్న సందర్భంగా దమ్మపేట గ్రామ పంచాయతీ గ్రామ సభను మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలంలో సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ గ్రామసభలో సంబంధిత అధికారులు పాల్గొంటారు అని, గ్రామస్తులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు



# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్మని నిరుపేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేడు గడపగడపకు సంక్షేమ ఫలాలు అందేలా చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన, సీఎంఆర్ఎఫ్,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటివరకు 15 విడతలలో చెక్కుల పంపిణీ చేపట్టామన్నారు.ఇందుకుగాను ఇప్పటివరకు 15 విడతల్లో 6883 మంది సీఎం ఆర్ఎఫ్,లబ్ధిదారులకు రూ. 163030600 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించి 15 విడతలలో 4860 మంది లబ్ధిదారులకు రూ. 486563760 కోట్ల రూపాయలను అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆసుపత్రులలో మెరుగైన చికిత్స అందించడం కోసం నేటి వరకు 339 మంది బాధితులకు రూ. 64715000 కోట్ల రూపాయలను ఆపత్కాలంలో మెరుగైన వైద్యం కోసం అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొత్తం 12082 మందికి గాను రూ. 714309360 చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోనే మహిళా సంఘాలకు రూ.



359 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా 1 కోటి 17 లక్షల కుటుంబాలకు 5 లక్షల బీమా వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రాష్ట్రంలో రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయిలోనూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే అన్నారు.పని ఒత్తిడిలో పడి తల్లిదండ్రులను చూసుకోలేని ఉద్యోగస్తుల జీతంలోనుంచి 10 నుంచి 15 వేల రూపాయలను తల్లిదండ్రులకు అందజేసే విధంగా చట్టం చేసిందని, దీని ద్వారా కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ప్రతి ఒక్కరు ఎప్పటికీ గుర్తు గుర్తుపెట్టుకుంటారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్, రుణమాఫీ, రైతులకు రాయితీపై పనిముట్లు, ఇలాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు ఎంతో చేయూతని అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.సొంత చెల్లినే సరిగా చూసుకోలేని నాయకులు రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామంటూ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే విమర్శించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన శ్రీశైలం,నాగార్జునసాగర్, కోయిల్ సాగర్ , జూరాల నెట్టెంపాడు, లాంటి అనేక రిజర్వాయర్ల ద్వారా నేడు ఆయకట్టుకు సాగునీరు అందుతుందని.మేమే నీళ్లు తెచ్చామని చెప్పే నాయకులు వనపర్తి నియోజకవర్గానికి నీళ్లు అందించిన ఒక్క ప్రాజెక్టును ఎక్కడ నిర్మించారో చూపించాలని ఆయన ప్రశ్నించారు.మేఘన ఆభయాసం పేరున మృతి చెందిన కుటుంబాలకు 5000 ఆర్థిక సహాయం అందజేస్తుంటే చూడలేని కొందరు దద్దమ్మలు దానిని కూడా రాజకీయం చేయడం సిగ్గుమాలిన తనమని ఆయన అన్నారు.మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీయించి ధ్వంసం చేశారని నేడు రాష్ట్రాన్ని చక్కదిద్దడంలో 18 గంటలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రమిస్తున్నారన్నారు.గతంలోని కొందరు నాయకులు పక్క వాళ్ళు చేసిన పనులకు రంగులేసి తామేదో ఉద్ధరించినట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, పట్టణ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి మృతి



మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ బుధవారం నాడు దామస్తాపూర్ గ్రామానికి చెందిన పట్లొళ్ళ పాపిరెడ్డి (58), ఆయన భార్య పద్మమ్మ వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా, వారికి వివాహాలు కూడా జరిగాయి. అయితే, సుమారు 11 నెలల క్రితం వీరి కుమారుడు రాఘవరెడ్డి మృతి చెందడంతో పాపిరెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. మరోవైపు, వీరి కుటుంబశీలో చాలా ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి, అలగే పాత కేసులు ఉండటంతో, తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. ఈ క్రమంలోనే నిన్న రాత్రి భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన పాపిరెడ్డి, బుధవారం (01-04-2026) ఉదయం సుమారు 6:30 గంటల ప్రాంతంలో పట్లోల పుణ్యమ్మ పొలం వద్ద గల వేప చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు , అదే గ్రామానికి చెందిన సుంకి నర్సయ్య చూసి అట్టి గ్రామస్థులకు చెప్పినాడు స్థానికులు గమనించి సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తన భర్త కేవలం ఆర్థిక ఇబ్బందులు, పాత కేసుల వల్ల కలిగిన మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకున్నారని, దీనిపై ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని మృతుడి భార్య పద్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతిని వివరాలు: పట్లోల పాపిరెడ్డి ం/శీ కిస్టా రెడ్డి , వయస్సు:58 ఎతీం , కులం : రెడ్డి , వృత్తి: వ్యవసాయశీ , నివాసం: వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం , దామస్తాపూర్ గ్రామం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వధించిన ఎస్ కె చిన్నా రెడ్డి



మండలంలోని పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రామ్ సన్ మేన అల్లుడు గణేష్ శ్రావణి అలియాస్ విహాణ్య ల విహాహ వేడుకలు చేపూర్ లోని ఏం ఎస్ గార్డెన్ లొ బుధవారం ఘనంగా జరిగాయి ఈ పెండ్లి వేడుకలకు ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కె చిన్నారెడ్డి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఆయన వెంట్ట పల్లె సర్పంచ్ సంజీవ్ పార్దేమ్ తాజా మాజీ సర్పంచ్ ఇందూర్ సాయన్న. మాజీ ఎంపిటిసి లు జన్నేపల్లి గంగాధర్ ఎల్క రంజిత్ చేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్,కపిల్ గౌడ్, గంజి మనోహర్, జారిగే శ్రీనివాస్, కొంపల్లి సుధాకర్, లింబద్రి గౌడ్, ఎన్ ఎస్ రెడ్డి, ఉపాధ్యాయడు గోల్కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుళ్ళిన చికెన్ సీజ్!



ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. ప్రత్యూష





**ఈకాలం ఆదిలాబాద్**

ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ బార్ అండ్ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. ప్రత్యూష చేసిన తనిఖీల్లో కుళ్ళిపోయిన చికెన్ లభించింది. అన్ని రెస్టారెంట్లలో ఇదే పరిస్థితి ఉందని, ఇకపై ఇలాంటివి పునరావృతమైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రత్యూష తెలిపారు. కుళ్ళిన చికెన్ షాంపుళ్లు లభ్యమైన వరుణ్ బార్ అండ్ రెస్టారెంట్ కు సంబంధించిన శాంపుల్లను ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపించామని, దాంట్లో ఏమైనా తేడాలు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. అపరిశుభ్రమైన కిచెన్ పరిసరాలు ఉన్నా.. తాజాతనం లేని మాంసాలను ఫ్రిజ్లలో భద్రపరిచినా.. కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇకపై తనిఖీలు ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.

# రేగోడు మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన టిపిసిసి సభ్యులు మున్నూరు కిషన్

**– రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్**



ఆందోల్ నియోజకవర్గం రేగోడు మండలం లో ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రేగోడు మండలంలో నిర్వహించబడింది.గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో, రేగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మున్నూరు కిషన్ రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డియంబర్ రావు పీరా నాయక్ చోటు బాయ్ మాజీ జెడ్పిటిసి రాజేంద్ర పటేల్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

# గిరిజన విద్యార్థుల మధ్య మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**– ధర్మారం మినీ గురుకులంలో కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి..**

**– పాఠశాలను పదవ తరగతి అఫ్ గ్రేడ్ చేస్తానని హామీ..**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు మరియు వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తన జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మినీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన



చేయడంతో పాటు నూతన కిచెన్ షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యకు ప్రధాన ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరి చేసిందని మంత్రి అడ్లూరి తెలిపారు.ధర్మారం మండలంలోని గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రాజకీయంగా తొలిసారి అవకాశం కల్పించిన ధర్మారం మండలం పై తనకు ప్రత్యేక గౌరవం ఉంటుందని మంత్రి తెలిపారు. గెలిచినా ఓడిన ధర్మారం మండల ప్రజలు తన వెన్నంటి ఉన్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మారం మండలానికి ఇప్పటికే ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాల మంజూరుకి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళతో పాటు పరీక్షలకు హాజరైన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పదవి విరమణ మహోత్సవ శుభాకాంక్షలు



భరత్ సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులు పెన్షనర్స్ అసోసియేషన్ సన్మాన సభలో డాక్టర్ రంగారెడ్డి. డెమో వసంత్ రావు. మాట్లాడుతూ టీఎన్జీవో నాయకుడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మెడికల్ కాలేజ్ సంగారెడ్డి లో పనిచేస్తున్న వీ నరసింహులు గారికి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు భగవంతుడు కల్పించాలని కోరుతూ అసోసియేషన్ ద్వారా అభినందనలు తెలిపారు సంగారెడ్డి వికారాబాద్ డిఎండిహెచ్ ఆఫీసులో పనిచేసిన. తోటి సిబ్బంది.సన్మాన కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గుండయ్య మల్లికార్జున్ సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు ఉద్యోగులు పాల్గొన్నారు

# సిమెంట్ బెంచ్ లు సిమెంట్ బల్లలు అందించిన దాత శ్రీ మల్లికార్జున బోర్వెల్స్ ఇందూరి మల్లేష్ శీను సన్మానించిన ఆలయ సిబ్బంది

**– జుక్కల్ గ్రామ నివాసి ఇందూరి మల్లేష్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలం బోరంచ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారి 7 వారాల మహా జాతర త్వరలో విచ్చేస్తున్న సందర్భంగా భక్తులకు కూర్చోవడానికి ఇబ్బందులు కాకుండా, 3 సిమెంట్ బెంచీలు (సిమెంట్ బల్లలు) ను దాత: శ్రీ మల్లికార్జున బోర్ వెల్స్ పేరు: ఇందూరి మల్లేష్, గ్రామం: జుక్కల్ వారు గుడి దగ్గరకు ఇచ్చారు, ఈ రోజు గుడి వద్దకు చేరుకున్నాయి, దాతకు ఆలయ సిబ్బంది శేఖర్ స్వయంగా కలిసి శాలువాతో సన్మానించి, అమ్మవారి ఫోటో ను బహుమతి గా ఇవ్వడం జరిగింది, దాతకు ఆలయం తరుపున మరియు గ్రామ ప్రజలు మరియు భక్తులు దాతకు ప్రతేక్య కృతజ్ఞతలు తెలియజేశారు
అమ్మవారి గుడి దగ్గరకు, దాతలు, భక్తులు సేవలు, వారికి అమ్మవారు అంతకు 100 రేట్లు లాభాలను ఇస్తుంది.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149